హైదరాబాద్ వార్త

ప్రేమ వ్యవహారం..
మరో ప్రాణం తీసింది?

- నగర శివార్లలో అర్ధరాత్రి యువకుని దారుణ హత్య
- కత్తులతో దాడి చేసి హతమార్చిన అగంతకులు

బాలాపూర్ పిఎస్ ముందు ధర్నా చేస్తున్న బంధువులు(ఇన్‌సెట్) హతుడు డేగావత్ పవన్ (ఫైల్ ఫోటో)

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలో అర్ధరాత్రి ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. మూత్ర విసర్జన కోసం ఇంట్లో నుండి బయటకు వాష్‌రూంకు వచ్చిన యువకుడిపై అగంతకులు విచక్షణారహితంగా కత్తులతో దాడి చేయగా తీవ్ర గాయాలై మృతి చెందాడు. మరో వర్గానికి చెందిన యువతితో ప్రేమ వ్యవహారమే హత్యకు దారి తీసినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే యువకుని హత్యకు నిరసనగా కుటుంబ సభ్యులు, బంధువులు పిఎస్ ముందు ధర్నా చేశారు. ఈ సంఘటన నగరానికి ఆనుకొని బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వెల్దండ మండలం కేస్లి తాండాకు చెందిన డేగావత్ పూలియా కుటుంబం నగరానికి వలస వచ్చి చాలా సంవత్సరాల నుండి షాహిన్‌నగర్‌లోని వాది ఎ ఒమర్ కాలనీలో నివసిస్తున్నది. పూలియా కొడుకు పవన్ (20) ఇంటర్ డిస్‌కంటిన్యూ అయి ఖాలీగా ఉంటున్నాడు. అయితే బుధవారం అర్ధరాత్రి సమయంలో వాష్‌రూం కోసం ఇంట్లో నుండి బయటకు వచ్చిన పవన్‌ను అక్కడే మాటువేసి ఉన్న ఇద్దరు కత్తులతో దారుణంగా పొడిచి పరారయ్యారు. దీంతో భయంతో అరుస్తూ ఇంట్లోకి వెళ్ళి కుప్పకూలిపోగా కుటుంబ సభ్యులు గమనించి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పవన్ మృతి చెందాడు. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న మహేశ్వరం డిసిపి శ్రీనివాస్, ఎసిపి అంజయ్య, బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్‌లు సంఘటనా స్థలానికి వచ్చి విచారణ జరిపి పరిస్థితిని సమీక్షించారు. అయితే హత్యకు గల కారణాలపై దర్యాపుతున్నామని వారు వెల్లడించారు. ఇదిలా ఉండగా పవన్ హత్యకు వేరే వర్గం యువతితో ప్రేమ వ్యవహారం కారణమని తెలుస్తోంది.

పోలీస్ స్టేషన్ ముందు బంధువుల ధర్నా.. బిజెపి నేతల సంఘీభావం

పవన్ హత్య విషయం తెలియడంతో వివిధ ప్రాంతాల్లో ఉంటున్న బంధువులు, గ్రామస్తులు తరలివచ్చి ధర్నా చేశారు. బాలాపూర్ పిఎస్ వద్ద ఆందోళన చేసిన వారు నిందితులను ఉరి తీయాలంటూ డిమాండ్ చేశారు. గిరిజన యువకుడి హత్య విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, దళితమోర్చా అధ్యక్షుడు గుండె నాగార్జున బాబు తదితరులు పిఎస్ వద్దకు వచ్చి పవన్ దారుణ హత్యను ఖండించారు. ఈ సందర్భంగా వారు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలనీ నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పెట్రోల్ బంక్ కార్మికుడి హత్య కేసులో
ముగ్గురు నిందితుల రిమాండ్

నార్సింగి, మార్చి 9 ప్రభాతవార్త : ఈ నెల 6.వ,తేదీ అర్ధరాత్రి పెట్రోల్ బంక్ కార్మికుడిని హత్య చేసిన ఘటనలో ముగ్గురు నిందితులను నార్సింగి పోలీసులు గురువారం రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడ గ్రామంలో ఉన్న ఓ పెట్రోల్ బంక్‌కు అదే గ్రామానికి చెందిన గండయ్య కుమారుడు టంగటూర్ నరేందర్(28), ఎట్టయ్య కుమారుడు ఎ.అనూక్(31), కృష్ణ కుమారుడు ఎం.మల్లేష్(30)లు ఈ నెల ఆరో తేదీ అర్ధరాత్రి కారులో వెళ్లి పెట్రోల్ పోయాలని కార్మికులు సంజయ్, చోటులను అడిగారు. అప్పటికే బంక్ బంద్ చేసిన కార్మికులు ఇప్పుడు పోసేది లేదన్నారు. చాలా దూరం వెళ్లాలి, నడుచుకుంటూ వెళ్లలేమని బతిమాలడంతో కార్మికులు కారులో పెట్రోల్ పోశారు. అనంతరం డబ్బులు ఇవ్వమని అడిగినందుకు కోపోద్రేకులైన సదరు ముగ్గురు నరఏందర్, అనూక్, మల్లేష్‌లు చోటు, సంజయ్‌లపై విచక్షణా రహితంగా దాడి చేశారు. ఈ దాడిలో సంజయ్ అక్కడికక్కడే కుప్పకూలగా, చోటుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి సంజయ్, చోటులను నార్సింగిలోని అరూన్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకురాగా సంజయ్ సంఘటనా స్థలంలోనే మృతి చెందాడని వైద్యులు స్పష్టం చేశారు. సంచలనం సృష్టించిన ఈ ఘటనపై పోలీసులు అన్ని రకాల ఆధారాలు సేకరించి, సదరు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిపై ఉన్న పాత కేసులను ఆధారంగా చేసుకొని పీడీ యాక్ట్ పెట్టేందుకు నార్సింగి పోలీసులు సిద్ధమవుతున్నారు.

'నవరత్న మహిళా పురస్కారాల' ప్రదానం

'నవరత్న మహిళా పురస్కారాల'ను ప్రదానంచేస్తున్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

చిక్కడపల్లి,మార్చి 9 ప్రభాతవార్త: జీవిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని 'నవరత్న మహిళా పురస్కారాల' ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై ఈ పురస్కారాలను వివిధ రంగాలకు చెందిన మహిళలకు అందించి గౌరవించారు. సభకు కళాపోషకులు డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో గౌరవ అతిథులుగా మేడ్చల్ మల్కాగిజిరి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, దక్షిణమధ్యరైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ, వాగ్దేవి సంగీత నిలయం(గుంటూరు) వ్యవస్థాపకురాలు రామరాజు లక్ష్మీశ్రీనివాస్, ఆదర్శ ఫౌండేషన్ స్థాపక అధ్యక్షుడు డాక్టర్ కుసుమ భోగరాజు, గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ చైర్మన్ గిడుగు కాంతి కృష్ణ, ఎన్ఆర్ఆర్. చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ ఎస్.రామచంద్రరావు, సంఘసేవకురాలు ఎం.విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అమ్మటానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

చార్మినార్,మార్చి 9 ప్రభాతవార్త : పాతబస్తీ మౌలాకాష్లిల్లలో గంజాయి విక్రయించటానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను రెయిన్‌బజార్ పోలీసులు అదుపులోకీ తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు కేజిల ఇరవై గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. మంగళహాట్‌కు చెందిన క్రిష్ణసింగ్ (36),షాహిన్‌నగర్‌కు చెందిన జావిద్ (51),యాకుత్‌పురకు చెందిన షర్బాజ్ (48)లు కలిసి గుట్టు చప్పుడు కాకుండ పాతబస్తీలోని మౌలాకాష్లిల్లలో గంజాయి అమ్మటానికి ప్రయత్నించారు. పోలీసులు ముగ్గురిని అదుపులోకీ తీసుకుని వారి వద్ద నుంచి రెండు కేజీల ఇరవై గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును రెయిన్‌బజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సిపిఆర్‌పై అవగాహన

హైదరా బాద్, మార్చి 9,ప్రభాతవార్త: స్పూర్తిభవన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం నల్లకుంటలో నిర్వహించిన ఈకార్యక్రమంలో డాక్టర్ విజయ్ రావ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా హార్ట్‌ఎటాక్ వచ్చిన సందర్భంలో సిపిఆర్ ఎలా చేయాలనే దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మధుసూధన్‌యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చుట్టుముట్టిన ఫ్లూ వైరస్

కోవిడ్ తరహాలో హెచ్3ఎన్2

ఇంట్లో ఒకరి నుంచి ఒకరు ఆస్వస్థత

తుంపర్ల ద్వారా విస్తరిస్తున్న ఫ్లూ

రోగులతో కిక్కిరిసిపోతున్న ఆస్పత్రులు

శానిటైజ్, మాస్క్‌లు ధరించాలి : వైద్యులు

హైదరాబాద్, మార్చి 9 ప్రభాతవార్త : నగరవ్యాప్తంగా వైరల్ ఇన్ఫెక్షన్లు, ఇన్‌ఫ్లూయెంజా కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఒమిక్రాన్ రూపంలో కోవిడ్ థర్డ్‌వేవ్ ప్రవేశించి ఏడాది దాటినా ఇంకా దాని రూపాంతరాలు వ్యాప్తిలోనే ఉంటున్నాయని వైద్యనిపుణులు అంచనా వేస్తున్నారు. తమ వద్దకు వస్తున్న ప్రతి ఇద్దరు రోగుల్లో ఒకరు దగ్గు, జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నారని పేర్కొంటున్నారు. సాధారణ ఫ్లూతో పోలిస్తే వీరిలో కొంత భిన్న లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ మందిలో 102 నుంచి 104 పారన్‌హీట్ వరకు తీవ్ర జ్వరం ఉంటోంది. 2-3 వారాల వరకు దగ్గు, తీవ్రమైన నీరసం వేధిస్తున్నాయి. తుంపర్ల ద్వారా ఫ్లూ వైరస్ ఇతరులకు వ్యాప్తిచెందుతోందని వైద్యులు పేర్కొంటున్నారు. ఇంట్లో ఒకరి నుంచి ఒకరు ఆస్వస్థతకు గురవుతున్నారు. చిన్నపిల్లలు కూడా తీవ్ర జ్వరం దగ్గు, గొంతు నొప్పి తదితర లక్షణాలతో బాధపడుతున్నారు. రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్నవారు సులువుగా ఇన్‌ఫెక్షన్ బారిన పడుతున్నారు. తొలుత గొంతునొప్పి తర్వాత ఒక్కసారిగా జ్వరం పెరుగుతోంది. రెండు రోజుల్లో జ్వరం తగ్గినా దగ్గు తీవ్ర నీరసం మాత్రం కొనసాగుతోంది. గత రెండు నెలరోజులుగా ఇన్‌ఫ్లూయెంజా కేసుల పెరుగుదల అధికంగా ఉంది. చాలా మందిలో దగ్గ ఎక్కువగా ఉంటోంది. అస్తమా, అలర్జీ, ఇతర ఊపిరితిత్తుల సమస్యలున్న వారిలో సమస్యలు మరింతగా పెరుగుతున్నాయి. ఈ వైరస్‌కు వాయుకాలుష్యం తోడుకావడంతో సమస్య తీవ్రమవుతోంది. హెచ్3ఎన్2 వైరస్‌గా అనుమానిస్తున్నా ఇలాంటి లక్షణాలు ఉన్నవారికి ఆస్పత్రుల్లో ప్రత్యేక పరీక్షలు చేయడం లేదు. లక్షణాలు బట్టి మందులు ఇచ్చి పంపిస్తున్నారు. ఫీవర్ ఆస్పత్రి, గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆస్పత్రులు రోగులతో కిక్కిరిసిపోతున్నాయి. సాధారణ రోజుల్లో పీవర్ ఆస్పత్రిలో 600-700 మంది వరకు ఔటోపేషెంట్లుగా నమోదు అయ్యేవారు. సోమ, శనివారాల్లో ఓపి వెయ్యి మంది దాటుతున్నారు. వారిలో ఎక్కువగా దగ్గు, ఆయాసం, గొంతు నొప్పి తదితర లక్షణాలతో బాధపడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. దీంతో చాలా మంది యాంటీబయోటిక్స్ తీసుకుంటున్నారు. వైరస్ కారణంగా ఈ ఇన్‌ఫెక్షన్లు వస్తున్నాయని, వీటికి యాంటిబయోటిక్స్ అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు.బాధితుల్లో పిల్లలు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారే ఎక్కువగా ఉంటున్నారని ఫీవర్ ఆస్పత్రివర్గాలు వివరిస్తున్నారు. కోవిడ్ వ్యాప్తి తగ్గడంతో ప్రజలు మాస్క్ వాడకాన్ని దాదాపుగా మర్చిపోయారని, రద్దీ ప్రాంతాల్లోనూ ఎవరూ పెద్దగా మాస్క్ వాడటంలేదని విశ్లేషిస్తున్నారు. అందుకే వైరల్ జ్వరాలు ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపిస్తున్నాయని వైద్యులు అంటున్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.ఈ వైరస్‌ల బారినపడిన వారు అజిత్రోమైసిన్ వంటి యాంటీబయోటిక్స్‌ను ఎక్కువగా వాడరాదు. ఇలాంటి వారికి ఫ్లూ వ్యాక్సిన్లు రక్షణనిస్తాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- తరచూ సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలి
- జనం మధ్యలో ఉంటే మాస్క్ ధరించాలి. చేతులు శానిటైజ్ చేసుకోవాలి
- కరచాలనంతో ఇన్‌ఫోక్షన్ వ్యాపించే ప్రమాదం ఉంది. కరచాలనం కంటే నమస్కారం చేయడం ఉత్తమం
- జనసమర్థ ప్రాంతాల్లోకి మాస్క్ లేకుండా వెళ్లకూడదు
- కళ్లు, ముక్కు, నోటిని అధికంగా తాకడం, రుద్దడం వంటివి మానాలి
- బట్టలు, తువ్వాల, వాటర్ బాటిళ్ల వంటి వ్యక్తిగత వస్తువులను ఇతరులతో పంచుకోకూడదు
- జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి, ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ ఉంటే చల్లని పదార్థాలకు దూరంగా ఉండాలి.

పిఆర్‌టియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డికి సీపీఎస్ మద్దతు

సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞని మద్దతు కోరుతున్న శ్రీపాల్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు టిఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు, అదే విధంగా జిల్లాల్లోని సిపిఎస్ ఉపాధ్యాయులందరూ చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జం చెన్నకేశవరెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరుతూ గురువారం తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయ్స్ యూనియన్ కేంద్ర కార్యాలయానికి పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డివచ్చి స్థితప్రజ్ఞను కలిశారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ పాత పెన్షన్ పునరుద్దరణ వ్యతిరేక శక్తులను అంతం చేయానే ఉద్దేశంతోఒ 9 జిలాల్లోని సంఘ ప్రాథమిక సభ్యుల ప్రయోజనాల దృష్ట్యా పిఆర్‌టియు టిఎస్ అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. గత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డి, కూర రఘోత్తంరెడ్డి,పట్టభద్రుల ఎన్నికల్లో సురభివాణిదేవి, పల్లె రాజేశ్వర్‌రెడ్డిలు సీపీఎస్ ఉద్యోగుల మద్దతుతో మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలిశారని, అదే ఐక్యతతో గుర్రం ఎన్నకేశవరెడ్డిని గెలిపించాలని కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 29742 వేల ఓటర్ల నమోదులో 28శాతం ఉన్న దాదాపు 8 వేల ఓట్లతో సీపీఎస్ ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు.సీపీఎస్ ఉద్యోగుల మహోద్యమానికి పిఆర్‌టియు సంపూర్ణ మద్దతు ఉంటుందని శ్రీపాల్‌రెడ్డి తెలిపారు సీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి బలమైన క్యాడర్ ఉంది

బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో ఇంటింటికి తెలుగుదేశంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన

ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో ఇంటింటికి తెలుగుదేశంలో కాట్రగడ్డ ప్రసూన శ్రీపతి

బేగంపేట మార్చి 9,ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి బలమైన క్యాడర్ ఉందని, సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన అన్నారు.గురువారం సనత్‌నగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలతో పాటు బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో కాట్రగడ్డ ప్రసూన,శ్రీపతి సతీష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాట్రగడ్డ ప్రసూన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ కల్గిన కార్యకర్తలు ఉన్నారని,తెలుగుదేశం పార్టీ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణాలో తెలుగుదేశం పార్టీ పాలన రావాలని ప్రజల నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిల్చి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు శ్రీపతి సతీష్‌కుమార్,సనత్‌నగర్ డివిజన్ కో ఆర్డినేటర్ కానూరి జయశ్రీ,బేగంపేట డివిజన్ కో ఆర్డినేటర్ వాహెద్,రాజేంద్రప్రసాద్, ఎం.రాజు, బోనాల శ్రీనివాస్‌గౌడ్, ప్రసాద్, యాదగిరి, రాజన్న, మధు,కృష్ణ, మూర్తి, మధుముదిరాజ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతను పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి

బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ జి.శంకర్‌రాజు

ట్రాఫిక్‌పై అవగాహన సదస్సులో పాల్గొన్న ట్రాఫిక్ ఏసిపి శంకర్‌రాజును సన్మానిస్తున్న రికగ్నైజ్‌డ్ స్కూల్ మానేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు

యూసుఫ్‌గూడ, మార్చి 9, ప్రభాతవార్త : యువత అతివేగంగా వాహ నాలు నడుపుతూ ఇతరులకు ప్రమాదాలను జరిగేలా వ్యవహరించడం చట్టపరంగా నేరస్తులుగా పరిగణించబడతారని రోడ్డు భద్రతను పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ జి.శంకర్‌రాజు అన్నారు. హైదరాబాద్ రికగ్నైజ్డ్ స్కూల్ మానేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన సదస్సు, పదవతరగతి ఫైనల్ పరిక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు మోటీవేషన్ క్లాసులకు తగిన విధంగా సూచనలు సలహాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏసిపి శంకర్‌రాజు మాట్లాడుతూ రోడ్డు భద్రత ట్రాఫిక్‌పై అవగాహన కలిగిఉండాలని స్టాప్‌లైన్ ట్రాఫిక్ పోలీసులు ఏవిధంగా రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణలు చేస్తారో వాటిని గురించి క్లుప్తంగా వివరించారు. ముఖ్యంగా యువత సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని రాంగ్‌రూట్‌లో వాహ నాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని దీని వలన వారి అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని వారి కుటుంబాలలో విషాదాలు నెలకొంటుంటాయని వివరించారు. చిన్న చిన్న సమస్యలకు కూడా భయపడకుండా ప్రాణాలు తీసుకోవద్దని ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ నాగరాజు, రికగ్నైజ్డ్ స్కూల్ మానేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్.అగస్టిన్, కార్యదర్శి సుధాకర్, కోశాధికారి ఎమ్‌డి.క్వాజాకుతుబుద్దీన్ పాల్గొన్నారు.

నాట్యయోగ కార్యక్రమం

నృత్యగురువు డా: కె.ఉమా వైజయంతిమాలను సన్మానిస్తున్న ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కె.వి రమణాచారి

బేగంబజార్, మార్చి 9 ప్రభాతవార్త: శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషనిలయంలో నవ్య నాటక సమితి ఆద్వర్యంలో 65వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని)"నాట్యయోగ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖ నృత్య గురువు,న్యూజెర్సీ అమెరికా డాక్టర్ కాళ్లకూరి ఉమావైజయంతిమాలను తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కె.వి.రమణాచారి శాలువ కప్పి సన్మానించారు.ఈకార్ యక్రమంలో డిప్యూటి డైరెక్టర్‌ట్రెజరీ అకౌంట్స్ అధికారిణి జి.వసుంధర,అభినవ సత్యభామ,సంగీత నాటక అకాడమి పురస్కార(గ్రహీత కళాకృష్ణ,తెలుగు విశ్వవిద్యాలయం రిటైర్డ్ డాక్టర్ భాగవతుల సేతురామ్,నిర్వాహక సంఘం అధ్యక్షు రాలుయు.వి.ఎల్.ఆనంద,అధ్యక్షులు వి.విజయకుమార్, సమన్వయకర్త సుధామాలనిష్టల,కోశాధికారి యు.హెచ్.హరినాథ్‌బాబు, కార్యదర్శి నవ్యనాటకసమితి ఆర్.ఎస్.సుధారాణి పాల్గొన్నారు.

రెండేళ్ల బాలుడిపై
వీధి కుక్కల దాడి
తీవ్రంగా గాయపడిన బాలుడు

శ్రీహాన్ బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసిన దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 9, ప్రభాతవార్త : రాజేందర్‌నగర్ అత్తాపూర్‌లో రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. విచక్షణ రహితంగా బాలుడిని కుక్కలు కరవడంతో బాలుడు కేకలు వేశాడు. దీంతో స్థానికులు గమనించి కుక్కలను తరిమికొట్టి పల్లాడిని రక్షించారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని తేజస్వినినగర్ మెథడిస్ట్ చర్చ్ ఎదురుగా సన్‌రైజ్ టవర్స్ వద్ద కూలిపని చేసుకునే దంపతుల రెండేళ్ల కుమారుడు ఇంటి ముందు ఆడుకుంటుండగా ఆరు వీధి కుక్కలు వెంటపడాయని, బాలుడి ఉదరం కింద, మర్మాంగాల వద్ద తీవ్రంగా గాయపర్చడంతో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. స్థానికంగా వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని, వాటితో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ స్థలంలో వెలసిన ప్రహరీ తొలగింపు

జెసిబి సహాయంతో ప్రహరి గోడను తొలగిస్తున్న ఆర్ఐ భారతి

దుండిగల్, మార్చి 9 ప్రభాతవార్త : ప్రభుత్వ స్థలంలో వెలసిన ప్రహరి గోడను గురువారం రెవెన్యూ అధికారులు నేలమట్టం చేశారు. గండిమైసమ్మ-దుండిగల్ మండలం, బహదూర్‌పల్లి సర్వేనంబర్ 131లోని ప్రభుత్వ స్థలంలో కొందరూ ప్రీకాస్టుతో ప్రహరిని నిర్మించగా మరోచోట మట్టిపోసి రహదారిని ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో ఆర్ఐ భారతి గురువారం సదరు స్థలాన్ని సందర్శించి ఆక్రమణలు జరిగినట్లు గుర్తించారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు జెసిబి సహాయంతో ప్రభుత్వ స్థలంలో వెలసిన ప్రహరిని నేలమట్టం చేయడంతో పాటు రహదారిని ధ్వంసం చేసి రాకపోకలు జరగకుండా కందకం తీయించారు. ఈసందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కూల్చివేతలలో విఆర్ఏలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

మూసాపేట, మార్చి 9, ప్రభాతవార్త : ట్రావెల్స్ బస్సు ఢీకొని ఓ వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టి. శోభారాణి (62) భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై హబీబ్‌నగర్‌లోని ఓ ఫంక్షన్‌కి వెళ్ళి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో వేగంగా దూసుకువచ్చిన ఎస్.ఆర్.ఎస్ ట్రావెల్స్ బస్సు వారు ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వెనుక కూర్చున్న శోభారాణి కిందపడిపోయింది. దీంతో ఆమె తలపై నుంచి బస్సు వెళ్ళడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అభివృద్ధి పనులపై దక్షిణ మధ్యరైల్వే జీఎంతో ఎంపీ సమావేశం

జీఎం అరుణ్‌కుమార్ జైన్‌తో మాట్లాడుతున్న ఎంపీ డా.లక్ష్మణ్

తార్నాక, మార్చి 9 ప్రభాతవార్త: దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్‌ను గురువారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో రాజ్

సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కాలేరు, ఉమా

హైదరాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో, రాష్ట్ర మంత్రి కెటిఆర్ సహకారంతో అంబర్‌పేట నియోజక వర్గంలోని ఐదు డివిజన్‌లలో గతంలో ఎన్నడు చూడని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజా సమస్యలకు తాత్కాలికంగా కాకుండా దశల వారిగా శాశ్వత ప్రాతిపదికపైన పరిష్కారాలు అందిస్తున్నామని చెప్పారు. కాచిగూడ డివిజన్‌లోని కుద్బిగూడలో 15 లక్షలతో వేయనున్న మంచినీటి పైప్‌లైన్, పది లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే కాలేరు, కార్పోరేటర్ ఉమారమేష్‌యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కుద్బిగూడలో ప్రారంభించిన ఈ పనులు పూర్తి అయితే ప్రజలకు పరిశుద్ధమైన మంచినీరు, డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అనంతరం ఆయన బస్తీలో పాదయాత్ర చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఏలాంటి నాణ్యతాలోపం లేకుండా అన్ని పనులు సకాలంలో పూర్తి చేయించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల వేధింపులు అరికట్టాలి

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

ధర్నాచౌక్, మార్చి 9, ప్రభాతవార్త: ట్రాఫిక్ పోలీసులు చలాన్ల పేరుతో ప్రజలను వేధించటం దుర్మార్గమని, తక్షణమే వీటిని అరికట్టాలని టీడీపీ సికిం ద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షు లు పి.సాయిబాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ బంగారు తెలంగాణలో ట్రాఫిక్ నియంత్రణ కోసం నియమించిన పోలీసులు, ట్రాఫిక్ నియంత్రణ గాలికి వదిలేసి, చాటుమాటున నిలబడి ఫొటోలు తీయటం, ప్రజలను వేధించటం చేస్తున్నారని ఆరోపించారు. సంతోష్‌నగర్‌కు చెందిన హమాలీ ఎల్లయ్యను పెండింగ్ చలాన్లు చెల్లించి వాహనం తీసుకోవాలని వేధించటం వల్లనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లయ్య ది ఆత్మహత్య కాదని, అది ప్రభుత్వం, పోలీసులు చేసిన హత్యేనని అన్నారు. ఎల్లయ్య కుటుంబానికి తక్షణమే పది లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో ట్రాఫిక్ సమస్యలపై టీడీపీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ డీజీపీని కలిసి మెమోరాండం ఇచ్చామని, అప్పుడు ప్రభుత్వం నెలరోజులు గడువు విధించి, ట్రాఫిక్ చలాన్లు 50 శాతం మాఫీ చేస్తూ ఆదేశాలు జారీ చేయటం వల్ల 650 కోట్ల వరకు వసూలు అయ్యాయని గుర్తు చేశారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి నాగు నగేష్, పెద్దోజు రవీంద్రాచారి, యాదగిరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

వైఎస్సార్‌టిపి క్రిస్టియన్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా జి.డేవిడ్‌శాంతి రాజ్

డేవిడ్‌శాంతి రాజ్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

హైదరాబాద్, మార్చి 9,ప్రభాతవార్త: వైఎస్సార్‌టిపి క్రిష్టియన్, మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా జి.డేవిడ్ శాంతి రాజ్ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్‌టిపి నాయకులు హాజరై డేవిడ్ శాంతి రాజ్‌ను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకురాలు వైస్ షర్మిల తెలంగాణ రాష్ట్రాన్ని ప్రేమించి ప్రతి ఒక్క వర్గానికి,కులాన్ని ఆదరించి తెలంగాణ అభివృద్ధిసాధనే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. అందుబాలో భాగంగా రాష్ట్ర క్రిస్టియన్ విభాగాన్ని ఏర్పాటు చేసి తనను అధ్యక్షుడిగా నియమించినందుకు ధన్యావాదాలు తెలిపారు. గత 9సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి క్రైస్తవులను అడుగడుగునా అవమానిస్తున్నారన్నారు. క్రిస్టియన్ భవన్ పేరుతో నాలుగు ప్రాంతాల్లో శంకుస్థాపనలు చేశారని ఎద్దేవా చేశారు. శంకుస్థాపనల పేరుతో ,బిషప్‌లను, నానాయకులను పిలించి పలు ప్రాంతాల్లో తప్పడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో టి.ఆనంద్, పి.డెవిడ్, ఫ్రాన్సిస్, సంజీవ్, ప్రసాద్ పాల్గొన్నారు.

నేటి నుంచి మల్లన్న భ్రమరాంబ గొల్లకేతమ్మ నందీశ్వర ఏకాదశ వార్షికోత్సవాలు

హైదరాబాద్ మార్చి 9 ప్రభాతవార్త : కార్వాన్ తాళ్లగడ్డలో కొలువు తీరిని శ్రీశ్రీశ్రీ మల్లన్న భ్రమరాంబ గొల్లకేతమ్మ నందీశ్వర వార్షికోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఏకాదశ వార్షికోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వేదపండితులు వై. అవధూతశర్మ, హరిహర శర్మ, చంద్రశేఖర్ స్వామిలు తెలిపారు. ఈనెల 10వ తేది నుంచి 12వ తేది వరకు ఈ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. 10వ తేది శుక్రవారం ఉదయం శ్రీ మహాగణపతి పూజ, పుణ్యహవాచనం, అఖండ దీపారాధన, 11వ తేది శనివారం శ్రీ మహాగణపతి పూజ, పుణ్యహవాచనం, యోగిని, వాస్తు, నవగ్రహ, సర్వతోభద్ర మండప మహాన్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బ్రహ్మ కలష స్థాపన, అగ్నిప్రతిష్ట, స్థాపిక దేవాతా మూలమంత్ర హవనం, ద్వాదశ కలశ నది స్నపనము, కుంభాభిషేకం, చండీహోం, ఆదివారం 12వ తేదిన ఉదయం శ్రీ మల్లన్న కళ్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని చీఫ్ అడ్వైయిజర్ వాసుదేవయాదవ్, తాళ్లగడ్డ ప్రసిడెంట్ ఎ. రాజగోపాల్, సెక్రటరీ దుర్గాదాస్, కోశాధికారి హనుమంతుతో పాటు సాతెల్లి శంకర్‌యాదవ్, సుశీల్‌కుమార్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్‌లు తెలిపారు.

బర్త్, డెత్ సర్టిఫికెట్లు రద్దు చేసి విజిలెన్స్, సిఐడితో దర్యాప్తు చేయించాలి

జిహెచ్ఎంసి ఫ్లోర్‌లీడర్ జి.శంకర్‌యాదవ్ డిమాండ్

బేగంబజార్, మార్చి 9 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మహానగరపాలక సంస్థ,జనన,మరణ సర్టిపికెట్ల జారీపై విజిలెన్స్,సిఐడి దర్యాప్తు చేయించాలని,అక్రమంగా సర్టిపికెట్లను జారీ చేసిన జిహెచ్ఎంసి అధికారులను అరెస్ట్ చేయాలని బేగంబజార్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఫ్లోర్‌లీడర్ గొంటిశంకర్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానగర పాలక సంస్థ ఏకంగా 31వేల జనన,మరణ దృవీకరణ పత్రాలను అక్రమంగా చేసే వరకు మహానగరపాలకసంస్థ కమీషనర్ లోకేష్‌కుమార్ నిద్రపోతుండా అని ప్రశ్నించారు. ముఖ్యంగా పాతనగరంలో ఉన్న మీసేవా సెంటర్లపై ప్రత్యేక దాడులను నిర్వహించి బాధ్యులను అరెస్ట్ చేయాలన్నారు.పాతనగరంలోని మీసేవా కేంద్రాలల్లో అనేక అక్రమాలు జరుగుతున్నట్లు ఆయన ఆరోపించారు.మహానగర పాలక సంస్థ జనన,మరణ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు ఉందని విమర్శించారు.ముఖ్యంగా ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన వారికి ఎలాంటి దృవీకరణ పత్రాలను తనిఖీలు చేయకుండా జనన,మరణ దృవీకరణ పత్రాలను జారీ చేసినట్లు దుయ్యబట్టారు.సర్టిపికెట్ల జారీ చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థకే ప్రమాదమన్నారు.విజిలెన్స్,సిఐడి ద్వారా దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో మహానగర పాలకసంస్థ కమీషనర్ కార్యాలయం ముందు బిజెపి కార్పొరేటర్లు,బిజెపి నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కాగా అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి బిజెపి ప్రతిపక్ష ఫ్లోర్‌లీడర్ జి.శంకర్‌యాదవ్ కమీషనర్ లోకేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.బిజెపి కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు.మున్సిపల్‌శాఖ మంత్రి కెటిఆర్,మేయర్ గద్వాల విజయలక్ష్మి పూర్తి భాద్యత వహించాలని డిమాండ్ చేశారు.

7వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా : రంగ రవీందర్

కంటోన్మెంట్, మార్చి 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 7వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న తనకు బోర్డు ఎన్నికల్లో బిఆర్ఎస్ తరుపున పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని 7వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నేత రంగ రవిందర్ గుప్త శుక్రవారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రంగ రవిందర్ విలేకర్లతో మాట్లాడుతూ గత 20 యేండ్ల నుంచి టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేస్తూ తెలంగాణ కోసం అనేకు ఉద్యమాలు చేపట్టామన్నారు.బోర్డు ఎన్నికల్లో తనకు బిఆర్ఎస్ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో బిఆర్ఎస్ నేతలు వేణుగోపాల్, వినోద్, శేఖర్, దయాకర్‌లు పాల్గొన్నారు.

కొన్ని పత్రికలపై మంత్రి కేటిఆర్ విమర్శించడం సరైంది కాదు : చంద్రశేఖర్

కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త: కొన్ని దినపత్రికలు,టీవిఛానన్లపై ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

బిసిలకు ఎమ్మెల్సీ స్థానాలలో అన్యాయం

జల్లపల్లి అంజీ ఆవేదన

సైఫాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థులు ముగ్గురు అగ్రకుల సామాజిక వర్గానికి చెందినవారేనని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ చెప్పారు. తక్షణమే బిసిలకు ఎమ్మెల్సీ అభ్యర్థులలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 18 ఎమ్మెల్సీ స్థానాలలో 14 స్థానాలు ఎస్సీ, ఎస్టీ, బిసిలకు కేటాయించారని చెప్పారు. రాష్ట్ర జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు ఎమ్మెల్సీ స్థానాలలో అవకాశం కల్పించకపోవడం దారుణమని, వచ్చే ఎన్నికల్లో బిసిలు తగిన గుణపాఠం చెపుతారని జిల్లపల్లి అంజీ హెచ్చరించారు.

మహిళలను సన్మానించడం ఆనందంగా ఉంది

మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 9, ప్రభాతవార్త : మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గారాణి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జరిపేటి జైపాల్, పిసిసి డెలికేట్ వివివిఎస్ఎన్ చైదరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రంగాలలో సేవలందించిన మహిళలు సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వివివిఎస్ఎన్ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోని మహిళలకు సముచిత స్థానం కల్పించాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు దుర్గారాణి, రఘునందన్‌రెడ్డి, భాషిపాక నాగమణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూర్యప్రకాష్, దండే శ్రీను, యాదగిరి, మణెమ్మ, మూకయ్య, నాగుల మల్లేష్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఎమ్మెల్యే కనుసన్నుల్లోనే కబ్జాల పర్వం : మాధవరం కాంతారావు

బిజెపి శ్రేణులతో కాంతారావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 9, ప్రభాతవార్త : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కనుసన్నల్లోనే ఏదేచ్ఛగా కబ్జాలపర్వం కొనసాగుతుందని, బహిరంగ చర్చకు వస్తే ఆధారాలతో సహా ముందుంచుతామని కూకట్‌పల్లి బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు సవాలు విసిరారు. ఇటీవల బిఆర్ఎస్, బిజెపి పార్టీల మధ్య మాటల యుద్ధం అంతకంతకు పెరుగుతూ ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకుంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి బిఆర్ఎస్ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదివారం ఓ సమావేశంలో భాగంగా కూకట్‌పల్లి స్థానిక బిజెపి నేతలపై భూ కబ్జాలకు సంబంధించి పలు ఆరోపణలు గుపి ్పంచారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ మాధవరం కాంతారావు తనదైన శైలీలో ఎమ్మెల్యే కృష్ణారావుపై ధీటుగా సమాధానం ఇచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో భూకబ్జాలు, అవినీతి, అక్రమాలు, అక్రమ కట్టడాలు శాసనసభ్యుడికి ప్రమేయం లేకుండా జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. ఒకవేళ బిజెపి నేతలు బిఆర్ఎస్ నేతలు చేస్తున్నట్లు ఆరోపణలు ఆధారంగా కబ్జాలకు పాల్పడుతుంటే అధికారంలో ఉన్న ఎమ్మెల్యే కృష్ణారావు ఎందుకు ఇంతవరకు చర్యలు తీసుకోలేదో జవాబు చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. అతిపెద్ద ఓటర్ల సంఖ్యగల కూకట్‌పల్లి నియోజకవర్గానికి శాసనసభ్యులుగా ఉన్న కృష్ణారావు ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం ఆయన స్థాయిని దిగజార్చుకోవడమేనని ఎద్దేవ చేశారు. రోజు రోజుకు కూకట్‌పల్లి అసెంబ్లీలో బిజెపి పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరగడం జీర్ణించుకోలేక నిరాధారమైన ఆరోపణలు చేయడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రకాష్‌రావు, సూర్యారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, శ్రీకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదం విద్యార్థులు సంస్కృతాన్ని తప్పనిసరిగా నేర్చుకోవాలి

వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతినిధులు

తార్నాక, మార్చి 9 ప్రభాతవార్త: కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆద్వర్యంలో గురువారం ఆయుర్వేద విధానం అనే ప్రాజెక్టులో భాగంగా వర్క్‌షాప్ నిర్వహించారు. సంస్కృత భాషకు ఆయుర్వేద విద్యకు పంచగవ్యచికిత్స విధానానికి గల సంభందం గురించి ఆయుర్వేద నిపుణులు వివరించారు. వేదాలను మొదలుకొని సంస్కృతం సాహిత్యంలో అంతటా గోమాత గురించి వర్ణించడం జరిగిందని వక్తలు పేర్కొన్నారు. చరకసంహిత, సుశ్రుత సంహితతో పాటు సుమారు 200లకు పైగా గ్రంధాలలో మన ప్రాచీన భారతీయ వైద్యవిధానమంతా సంస్కృతంలోనే రచించారని చెప్పారు. మన సాంప్రదాయాన్ని రక్షించుకోవాలంటే సంస్కృత బాషను నేర్చుకోవాలని సూచించారు. ఆయుర్వేదశాస్త్రం ఆన్‌లైన్ ద్వార శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఆయుర్వేదం సంస్కృతం తరగతులు నిర్వహిస్తున్న డా. జోషి సంతోష్‌కుమార్ నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా. మురళీధరరాణి, అకాడమి డిప్యూటీ డైరెక్టర్ కె.వరలక్ష్మి, సీనియర్ శోధసహాయకుడు కే.వి.సూర్యప్రకాష్, వీరభద్రశర్మ, మంజీరతో పాటు సంస్కృత అకాడమి సభ్యులు పాల్గొన్నారు.

లివర్ దానం చేసిన మహిళలకు ఘన సన్మానం

హైదరాబాద్, మార్చి 9,ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో అన్నింట్లో ముందుంటున్న మహిళలు ఆరోగ్యకరమైన సమస్యలు,సవాళ్లు వచ్చినప్పుడు కూడా అంతే స్థాయిలో ముందుంటున్నారని సీనియర్ లివర్ స్పెషలిస్టు చెరియన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఫిమేల్ ఆర్గాన్ డోనర్స్‌ను ఘనంగా సన్మానించడమే కాకుండా వారి ధైర్యాన్ని కొనియాడుతూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్‌రోడ్ నెంబర్ 2లోని సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో అవయవదానం చేసిన మహిళలను డాక్టర్ టామ్ చెరియన్ సత్కరించారు. వారి సేవలను తీసుకున్న నిర్ణయాన్ని కొనియాడటమే కాకుండా వీరు మిగతావారికి ఆదర్శంగా నిలుస్తారని వీరు నిజమైన త్యాగమూర్తులని కొనియాడారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కళాశాల డైరెక్టర్ శ్రేయారెడ్డి, బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మహిళా కార్మికులకు మిఠాయిలు తినిపిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్, నార్సింగిలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బంది,కార్మికులను సన్మానిస్తున్న చైర్ పర్సన్ రేఖా యాదగిరి

పారిశుద్ధ్య మహిళా కార్మికులతో కార్పొరేటర్ హేమలతా రెడ్డి, లాల్‌బజార్‌లో మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి, మోండాలోని చాపల బావిలో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పోరేటర్ కొంతం దీపిక,కావ్య కిషన్ రెడ్డి తదితరులు

పురుషులు రాణించడం వెనుక మహిళల ప్రోద్భలం ఉంది

ఎమ్మెల్లార్‌ఐటిఎంలో ఘనంగా మహిళా దినోత్సవం

దుండిగల్.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్(ఎమ్మెల్లార్‌ఐటిఎం) మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసీ (ఎమ్మెల్లార్‌ఐపి)కళాశాలలు సంయుక్తంగా గురువారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిర్మలారెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల హక్కులు, సమాజాంలో వారు ఎదుర్కోంటున్న సమస్యలు, వివక్షలు, వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలు తదితర అంశాలను వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు సమాజంలో మార్పులు అవసరమన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రేయారెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉందన్నారు. కార్యక్రమంలో ట్రెజరర్ మమతారాజశేఖర్‌రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా పెంచాలి : మేయర్

నార్సింగి.. అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా పెంచి, ఉన్నత చదువులు చదివించాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను జరుపుకున్నారు. మహిళా కార్పోరేటర్లు, డ్వాక్రా మహిళలకు, కార్పోరేషన్‌లో పని చేస్తున్న కార్మికురాళ్లతో పాటు వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. భారీ కేక్ కట్ చేయించి వారికి తినిపించారు. అనంతరం మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ లింగ వివక్షకు తావివ్వకుండా ఆడ,మగ ఇద్దరిని సమానంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అమ్మాయిలకు చిన్నతనంలో వివాహాలు చేయవద్దన్నారు. ముఖ్యంగా పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్లు వంటి అంశాలపై మహిళలు శ్రద్ధ పెట్టాలన్నారు. స్త్రీ లేకపోతే సృష్టి మనుగడనే లేదన్నారు. దేవుడు అన్ని ఇళ్లల్లో అందుబాటులో ఉండలేనన్న ఉద్దేశంతోనే స్త్రీలను సృష్టించాడన్నారు. మహిళా సాధికారతనే మన ఇళ్ల నుంచే ప్రారంభమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, డ్వాక్రా మహిళా సంఘం అధ్యక్షురాలు మధుమతి, కార్పోరేటర్లు క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్, గోకరి శ్రీలత సురేష్‌గౌడ్, సాగర్‌గౌడ్, రాము, కవిత పెంటయ్య తదితరులు పాల్గొన్నారు. 18.వ,వార్డులో కార్పోరేటర్ శ్రీలతగౌడ్ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్‌ను కట్ చేసి మహిళలకు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే 7.వ,వార్డులో పద్మావతి యాదవ్ కాలనీ వాసుల మధ్య కేక్ కట్ చేసి పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. మణికొండ మున్సిపాలిటీలో చైర్మన్ నరేందర్ ముదిరాజ్, వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న మహిళలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నార్సింగిలో ఘనంగా జరిగిన ప్రపంచ మహిళా దినోత్సవం

నార్సింగి.. అవకాశాలను అందిపుచ్చుకుంటూ అటెండర్ స్థాయి నుంచి అంతరిక్షం దాకా అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్న తీరు గర్వంగా ఉందని నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి పేర్కొన్నారు. నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న మహిళా సిబ్బంది, కార్మికురాళ్లను ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని మహిళా కౌన్సిలర్లు అందరూ 'ప్రపంచ మహిళా దినోత్సవం' వేడుకలలో పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రేఖ యాదగిరి మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు ఉంటారన్నారు. తల్లి, చెల్లి, భార్య ఇలా అన్ని పాత్రల్లో మహిళలు సులువుగా ఇమిడిపోయి కుటుంభ భారాన్ని మోస్తున్నారన్నారు. నేడు వివిధ రంగాల్లో మగవారు గొప్పగా రాణిస్తున్నారంటే దానికి కారణం మహిళల సహకారం ఉండటమేనని గుర్తుంచుకోవాలన్నారు. తొలిసారి రాజకీయంలోకి రాగానే ప్రజలు నన్ను అక్కున చేర్చుకొని గెలిపించారని, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఆశీర్వాదంతో నార్సింగి మున్సిపల్ తొలి చైర్ పర్సన్‌గా అవకాశం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కటారి ఉషారాణి, అరుణజ్యోతి, సునీత గణేష్, విజేత ప్రశాంత్ యాదవ్, యాదమ్మ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య మహిళా కార్మికులను సన్మానించిన కార్పొరేటర్

జీడిమెట్ల.. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య మహిళా కార్మికులను గురువారం కార్పొరేటర్ హేమలతారెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఎదురులేని శక్తిగా రాణిస్తున్నారన్నారు. మహిళా కార్మికులకు ఎలాంటి ఇబ్బందు లు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మహిళా కార్మికులకు కార్పొరేటర్ చీరలను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్.. మహిళలులేనిది మానవ సృష్టి లేదని, మహిళలను ఎక్కడైతే గౌరవిస్తామో అక్కడ దేవతలు కొలువై ఉంటారని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 7వ వార్డుకు చెందిన మాజీ బోర్డు సభ్యులు ప్యారసాని శ్యామ్‌కుమార్ భాగ్యశ్రీల ఆధ్వర్యంలో గురువారం

శాసనమండలి ఎమ్మెల్యేల కోట అభ్యర్థులను అభినందించిన మంత్రులు ఎమ్మెల్యేలు

అభినందనలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 9, ప్రభాతవార్త : రాష్ట్ర శాసన మండలికి ఎమ్మెల్యేల కోటా అభ్యర్థులుగా దేశపతి శ్రీనివాస్, కుర్మయ్యగారి నవీన్‌కుమార్, చల్లా వెంకట్రామిరెడ్డిలను గురువారం అసెంబ్లీ ఆవరణలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన కార్యక్రమంలో మంత్రులు తన్నీరు హరీష్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, మహ్మద్‌అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, జగదీశ్వర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, వివేకానదగౌడ్, భేతి సుభాష్‌రెడ్డి, కాలే యాదయ్య, ఆల వెంకటేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, శంభీపూర్‌రాజు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉచితవైద్య శిబిరాలు దోహదం

యూసుప్‌గూడ, మార్చి 9, ప్రభాతవార్త : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని పిఆర్‌నగర్‌లోని నీలిమ ఆసుపత్రి వైద్యురాలు నీలిమ శ్రీనివాస్ తెలిపారు. ప్రతినెల 9వ తేదినీ నీలిమ9 పేరుతో గర్భినీ స్త్రీలకు ఉచితంగా వైద్య పరిక్షలు నిర్వహించడంతో పాటు వారికి మందులను కూడా అందజేయడం జరుగుతుంది. చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గర్భినీ స్త్రీలు ఈ వైద్య సిబిరంలో పాల్గొని వారికి సంబందించిన వివిధ రకాల అంశాలపై పరిక్షలు నిర్వహించుకుని మందులను వైద్య సేవలు పొందుతున్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శ్రీనువాస్, వెంకటేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కౌసల్య కాలనీలో కంటి వెలుగు కేంద్రం



కంటి వెలుగు కేంద్రంలో స్థానికులతో కార్పొరేటర్ ఆగం రాజు

నిజాంపేట్, మార్చి 9 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 17వ వార్డు కౌసల్య కాలనీలోని మల్లిఖార్జున రెసిడెన్సీలో నూతనంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాలసులు కంటి వెలుగు కేంద్రానికి హాజరై నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. పరీక్ష చేయించుకున్నవారిలో అవసరమైన వారికి కళ్ళజోళ్ళు, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు కృష్ణయ్య, చందు, సుజాత, మున్సిపల్ డాక్టర్ ఖాసిం, కాలనీవాసులు పాల్గొన్నారు.

రామరాజునగర్‌లో ఎమ్మెల్యే ప్రగతి యాత్ర

రామరాజునర్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పేట్‌బషీరాబాద్, మార్చి9 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రామరాజునగర్‌లో గురువారం ఎ మ్మెల్యే ప్రగతి యాత్రలో భాగంగా అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు నూతన ట్రాన్స్‌ఫార్మర్, డ్రైనేజీ పైపు లైన్, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే ఏర్పాటు చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణకాంత్‌రెడ్డి, డీవివి నాగేశ్వర్‌రావు, రవీందర్‌రెడ్డి, సతీస్, రాజేశ్వరి, సుధాకర్‌గౌడ్, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూధన్‌రాజు, జ్ఞానేశ్వర్, నాగేష్, గణేష్ పాల్గొన్నారు.

కిడ్నీ రోగులకు అవగాహన సదస్సు

అవగాహన కార్యక్రమానిక హాజరైన కిడ్నీ రోగులు

నిజాంపేట్, మార్చి9 ప్రభాతవార్త: ప్రపంచ మూత్రపిండాల దినోత్సవం సందర్భంగా ఓ ఆసుపత్రిలో గురువారం కిడ్నీ రోగులకు అవగాహన కల్పించారు. ఆసుపత్రిలో డయాలసిస్, మూత్ర పిండాల చికిత్స తీసుకుంటున్న సుమారు 30మంది రోగులకు పైగా ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ ఆహారపు అలవాట్లు, మెరుగైన జీవన శైలిని అలవరచుకుంటే మూత్ర పిండాల వ్యాధిని అరికట్టవచ్చునన్నారు. మూత్ర పిండాల దీర్ఘకాలిక వ్యాధులకు కారణం అధిక రక్తపోటు, మధుమేహం ప్రధాన అంశాలు. అంతే కాకుండా చిన్న చిన్న జబ్బులకు పెయిన్ కిల్లర్స్ వాడడం, వైద్యుల సూచన లేకుండా మందులు వాడడం వల్ల కిడ్నీలపై ప్రభావం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రమేష్, సంతోష్, డైటీషియన్ సవితా శాస్త్రి, టెక్నీషీయన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ఉంది

బిజెపి మహాంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్

ప్రసంగిస్తున్న బిజెపి మహాంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్

చిక్కడపల్లి, మార్చి 9 ప్రభాతవార్త: సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ఉందని బిజెపి మహాంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గాంధీనగర్‌లో మహిళామోర్చ కార్యాలయంలో బిజెపి మహాంకాళి జిల్లా సికింద్రాబాద్ మహిళామోర్చ అధ్యక్షురాలు లక్ష్మీపద్మజ ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన మహిళలకు సత్కరించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్‌గౌడ్ మాట్లాడుతఊూ సంఘంలో మహిళల పాత్ర, వారి ప్రాధాన్యత ఎంతో పెరిగిందని, ప్రస్తుతం వారంతా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజెపి మహాంకాళి జిల్లా సికింద్రాబాద్ మహిళామోర్చ అధ్యక్షురాలు లక్ష్మీపద్మజ మాట్లాడుతూ వివిధ రంగాలలకు మహిళల సేవలను గుర్తిస్తూ మహిళలు లేనిదే మనుగడలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్, కవాడీగూడ కార్పొరేటర్లు ఎ.పావనీ వినయ్‌కుమార్, రచనశ్రీ, కార్పొరేటర్లు సరళ, కె.దీపిక, సుప్రియతో పాటు మహిళామోర్చ పధాధికారులు, వివిధ డివిజన్‌లకు చెందిన అధ్యక్షురాలు, మహిళా కార్యకర్తలు, స్థానిక మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

లంగర్‌హౌస్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

పలు అభివృద్ధి పనుల వివరాలను ఎమ్మెల్యేకు వివరిస్తున్న శివశంకర్

మెహిదీపట్నం, మార్చి 9, ప్రభాతవార్త : లంగర్‌హౌస్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ తెలిపారు. గురువారం కాళిదాస్‌పుర, హరిదాస్‌పుర, రాందాస్‌పుర బస్తీలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌కు స్థానిక ఏరియా అధ్యక్షులు తంగెడపల్లి శివశంకర్ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ..లంగర్‌హౌస్ డివిజన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులతో స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అధికారులు తగు చర్యలు తీసుకుంటూ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. లంగర్‌హౌస్ అభివృద్ధి కోసం ఇప్పటికే కోట్లాది నిధులను ఖర్చు చేసి అభివృద్ధి చేశామని వివరించారు. బస్తీలు, కాలనీలలో నెలకొంటున్న డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి, అంతర్గత రహదారుల సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం కార్వాన్ అల్లూరిసీతారామరాజ్‌నగర్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు బస్తీ వాసులు ఉన్నారు.

బిఆర్ఎస్ పార్టీని పటిష్టం చేసేందుకు క్రిస్టియన్ మైనార్టీ సంఘాలు ఏకం కావాలి

బిషప్ పూల ఆంథోనితో సమావేశమైన స్వతంత్ర బిషప్‌లు, ఫాస్టర్‌లు

అడ్డగుట్ట, మార్చి 9 ప్రభాతవార్త: దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు దళిత క్రైస్తవ నాయకులు, బిషప్‌లు, ఫాస్టర్‌లు ఏకం కావాలని రాజారావు ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురువారం సికింద్రాబాద్ ఆర్చ్ బిషప్ హౌజ్‌లో ప్రముఖ కొలంబో ట్రస్ట్ పౌండర్ మైనార్టీ కమీషన్ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు రాజారావు ప్రతాప్ ఆధ్వర్యంలో కార్డినల్ బిషప్ పూల ఆంథోనితో ఫాస్టర్లు స్వతంత్ర చర్చిల ఫాదర్లు సమావేశమైయ్యారు. రాష్ట్రంలోని 200 మంది బిషప్‌లతో ముఖ్య మంత్రి కేసిఆర్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని బిషప్ పూల ఆంథోనితో సమావేశం చేయించారని కార్డినల్ బిషప్ దృష్టికి తెచ్చారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. సిఎం కేసిఆర్‌తో చర్చించి రాష్ట్రంలో 200 మంది బిషప్‌లు, క్రైస్తవ మేధావులతో సమావేశం ఏర్పాటు చేసేందుకు ఏప్రిల్ 30 లోగా సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని నిర్ణయించారు.

వివిధ రంగాలకు చెందిన మహిళలకు పురస్కారాలు

చిక్కడపల్లి, మార్చి 9 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవం, డాక్టర్ పోతుకూచి సాంబశివరావు జయంతి వేడుకలను పురస్కరించుకుని వివిధ రంగాలకుచెందిన మహిళలకు పురస్కారాలను అందించే కార్యక్రమం అశోక్‌నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసొసియేషన్ భవన ఆవరణలో విశ్వసాహితి, అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. విశ్వసాహితి అధ్యక్షుడు డాక్టర్ బి.జయరాములు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా బిజెపి మహిళామోర్చ ప్రధాన కార్యదర్శి ఎస్.మంజులారాణి హాజరై గజల్స్ ప్రక్రియలో విశేషంగా కృషిచేస్తున్న ప్రముఖ కవయిత్రతి రాజావాసిరెడ్డి మల్లీశ్వరికి, పద్యకవిత్వంలో డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి, బాలసాహిత్యంలో ఆకెళ్ళ సుబ్బలక్ష్మి, వైద్యరంగంలో డాక్టర్ పి.జ్యోత్స్న, ప్రత్యేక పిల్లల శిక్షణ రంగంలో జి.వాణి పురస్కారాలను అందించి గౌరవించారు. అదే విధంగా పోతుకూచి సాంబశివరావు పురస్కారాలను ఆచార్య టి.గౌరీశంకర్, ఆచార్య కడారి సత్యమూరినత, వివి.సత్యప్రసాద్, కెబిఎస్.శర్మ, డాక్టర్ ఎం.నాగేశ్వర్‌లు అందుకున్నారు. ఈ సభలో విశిష్ట అతిథులుగా బిజెపి ముషీరాబాద్ నియోజకర్గం కన్వీనర్ రమేశ్‌రామ్, బి.రామమూర్తి పాల్గొనగా గోళ్ళమూడి పద్మావతి సభను నిర్వహించగా సూర్యప్రకాశ్‌రావు సహకరించారు.

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నవీన్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

కంటోన్మెంట్ ఎన్నికల పిటిషన్ ఈ నెల 13కు వాయిదా

కంటోన్మెంట్, మార్చి 9 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసీలో విలీనం చేయాలని వికాస్ మంచ్ పోరాటానికి మద్ధతు పలుకుతూ బోర్డు ఎన్నికలను వచ్చే నెల ఏప్రిల్ 30వ తేదీన జరిగే ఎన్నికలను వాయిదా వేయాలని కంటోన్మెంట్ వికాస్ మంచ్ హైకోర్టులో దాఖలు చేసిన ఫిటిషన్ ఈ నెల 13వ తేదీకి వాయిదా పడిందిన వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం ఏబేలు, ప్రధాన కార్య దర్శి సంకి రవిందర్‌లు తెలిపారు.

మహిళా దినోత్సవం సందర్భంగా కార్పొరేటర్ కూన పారిజాతగౌడ్‌ను సన్మానిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద

తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు టిడిపిని ఎన్టీఆర్ స్థాపించారు

చిక్కడపల్లి మార్చి 9 ప్రభాతవార్త: తెలంగాణ గడ్డపైనే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ప్రకటించారని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు టిడిపిని స్థాపించారని, సమిష్టిగా కృషి చేసి రాష్ట్రంలో పార్టీకి తిరిగి కార్యకర్తలు, నాయకులు పూర్వవైభవం తీసుకురావాలని ఆ పార్టీ సికింద్రబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా పిలుపు నిచ్చారు. గురువారం గాంధీనగర్ డివిజన్‌లో స్థానిక టిడిపి అధ్యక్షుడు బి.రాజ ఆధ్వర్యంలో జరిగింది. అశోక్‌నగర్ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సాయిబాబా ప్రసంగించారు. ముఖ్యఅతిథులుగా పి.సాయిబాబా, పార్టీ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ పాల్గొని ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి తలుపుతట్టి, బొట్టుపెట్టి పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు శక్తిప్రేమ్, బి.రాజు, రామ్‌నగర్ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చంద్రమోహన్‌గౌడ్, భవానీ శ్రీనివాస్, యాదగిరి, సత్యనారాయణ, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్వాన్‌లో ఇంటింటికి తెలుగుదేశం

మెహిదీపట్నం, మార్చి 9, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ డివిజన్‌లోని జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఉన్నటువంటి పార్టీ జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ మహిళలకు బొట్టుపెడుతూ..గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బ్రోచర్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం బండారి వెంకటేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి బుగిడి అనూప్ కుమార్‌లు మాట్లాడుతూ...తెలంగాణ ప్రాంతాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజకీయంగా చైతన్య పరుస్తూ వారికి పార్టీలో అవకాశం ఇవ్వడంతో పాటు ఎంతోమంది నాయకులను తీర్చిదిద్దిందన్నారు. హైదరాబాద్ నగరాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉపాధికల్పన కల్పించిందని గుర్తు చేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు సురేందర్‌సింగ్, అన్వర్, దేవేందర్, శివరాజ్, ఖైరుద్దీన్, శ్రీను, బాలేశ్వర్‌గుప్తా, రహీంలతో పాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

కెసిఆర్ అన్నివర్గాలకు న్యాయం చేస్తున్నారు

మైనార్టీ కమీషన్ చైర్మన్ తారిక్‌అన్సారీను సన్మానిస్తున్న డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ

గన్‌ఫౌండ్రి, మార్చి 9ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమీషన్ చైర్మన్‌గా నియమితులైన యువ నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధన కీలక పాత్ర పోషించిన తారీక్‌అన్సారిని తెలంగాణ నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల నాయకులకు సముచిత న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో యూనియన్ సభ్యులు బి.శంకర్, నాలుగోతరగతి సహా అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

12న బేగంపేట్‌లో "స్టడీ అబ్రాడ్ ఫండింగ్ ఎక్స్‌పో"

హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త: ఈనెల 12న దేశంలోనే అతిపెద్ద స్టడీ అబ్రాడ్ ఫండింగ్ ఎక్స్‌పో ను బేగంపేట్‌లోని పాతవిమానాశ్రయం రోడ్డుకు సమీపంలో ఉన్న మనోహర్ హోటల్‌లో నిర్వహించనున్నట్లు విమేక్ స్కాలర్స్ వ్యవస్థాపకులు అర్జున్ ఆర్ కృష్ణ, దామినీ మహజన్‌లు తెలిపారు. ఈమేరకు గురువారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విదేశాలల్లో చదువుకోవానికి ప్లాన్ చేసుకునే భారతీయ విద్యార్థులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈఎక్స్‌పోలో యూఎస్, యూకె, కెనడా ,జర్మనీ ఆస్ట్రేలియా ,న్యూజిలాండ్ ,ఐర్లాండ్ ,ఇతర యూరోపియన్‌లో చదువుకోవాలనుకునే విద్యార్థులు హాజరు కావాలన్నారు. ఈఎక్స్‌పోకు 14కుపైగా బ్యాంకులు వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు హాజరవుతారని 12న మధ్యాహ్నం 23గంటలకు ప్రారంభమై సాయంత్రం 7గంటల వరకు ఈకార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.

ట్రాఫిక్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

భద్రత, ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న టీటీఐ ఎసిపి శంకర్‌రాజు

బేగంపేట మార్చి 9, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ పై అవగాహన కల్గి ఉండాలని, వాహనాలు నడిపే సమయంలో బ ద్రత ఎంతో ముఖ్యమని, బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి,శంకర్‌రాజు అన్నారు. గురువారం బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్, బేగంపేట టీటీఐ సిబ్బందివెంకట ప్రసాద్, నర్సింహులు ఆధ్వర్యంలో ఎయిర్ టెల్ ప్రధాన కార్యాలయంలో రోడ్డు బద్రత, ట్రాఫిక్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏసీపీ శంకర్ రాజు మాట్లాడుతూ ప్రమాదాల నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్‌పై పూర్తి స్థాయి అవగాహన కల్పించుకోవాలన్నారు. ముఖ్యంగా యువత రాంగ్ రూట్లో ప్రయాణించడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతూ వారు ప్రమాదాలకు గురి అవడంతో పాటు ఇతరులకు కూడా ఇబ్బందులు కల్గిస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని, ఈ ప్రమాదాల్లో కొన్ని సందర్భాల్లో కొందరు తీవ్రంగా గాయపడతుండగా మరికొందరు ప్రాణాలు సైతం కోల్పోతుండటం ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపుతుందని, యువకులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించి వారి ప్రాణాలను కాపాడు కోవాలన్నారు. అతివేగంతో ప్రయాణిస్తూ మరికొందరు ప్రమాదాలకు గురవుతున్నారని, అతివేగం ప్రాణాలకు ప్రమాదమని ఆయన హెచ్చరించారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలని పిలుపు నిచ్చారు. మీ రక్షణతో పాటు ఇతరుల రక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ వాహనాలు నడపాలని, ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైజిషా గోయింది. సాహూ, వెంకటనారాయణ, ట్రాఫిక్ సిబ్బందితో పాటు 100మంది ఎయిర్‌టెల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

దేశపతికి అభినందనలు తెలిపిన ఎర్రోళ్ల శ్రీనివాస్

అడ్డగుట్ట, మార్చి 9 ప్రభాతవార్త: ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమితులైన ప్రముఖ కవి దేశపతి శ్రీనివాస్‌ను గురువారం టీ.ఎస్.ఎం.ఎస్.ఐడిసి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి దేశపతికి అభినందనలు తెలియజేశారు.

చెక్కుల పంపిణీ

చెక్కులను అందచేస్తున్న కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్, జిహెచ్ఎంసి అధికారులు

అఫ్జల్‌గంజ్, మార్చి 9 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్క రించేందుకుగాను తనశక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ అన్నారు. డివిజన్ పరిధిలో పెరగుతున్న జనాభాఅనుగుణంగా జిహెచ్ఎంసి రోడు వెడల్పు కారక్రమాన్ని చేపట్టింది. రోడ్డు వెడల్పులో తమ స్థలాలను కోల్పొయిన వారికి ఆర్థిక నష్టాపరిహారం కింద చెక్కులను అంద చేశారు. ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు ప్రమోద్‌జైన్, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం

మహిళలను సన్మానిస్తున్న అభిత్యచారిట్రబుల్‌ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు నందకిషోర్‌వ్యాస్(బిలాల్)

అఫ్జల్‌గంజ్, మార్చి 9 ప్రభాతవార్త: మహిళలకు సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం ఇచ్చినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అధిత్యచారిట్రబుల్‌ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు నందకిషోర్ వ్యాస్(బిలాల్)అన్నారు. బుధవారం ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోషామహల్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్మిక మహిళలను శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ మండల ఆరోగ్య వైద్య అధికారి నిర్మలను సన్మానిస్తున్న కెపి ఎమ్మెల్యే వివేకానంద

వస్త్ర ప్రదర్శనపై మహిళల ఆసక్తి

యూసుఫ్‌గూడ, మార్చి 9, ప్రభాతవార్త : చేనేత కార్మికులు తయారుచేసే ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు మహిళలు మరింత ఆసక్తి కనబరుస్తున్నారు. మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటుచేసిన కళాసిల్క్ హ్యాండ్‌లూమ్ ఇండియా వస్త్ర ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంటుంది. చేనేత కళాకారులు అల్లికలతో చేసిన పట్టు, కాటన్ వస్త్రాలతో పాటు మంగళగిరి ఉప్పాడ, వెంకటగిరి, బాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, లెనిన్, కలంకారి, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్స్, బనారస్‌చీరలు, ఆభరణాలు స్టాల్స్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. ఏడురోజుల పాటు నిర్వహిస్తున్న ప్రదర్శనలో ప్రవేశం ఉచితం అనీ నిర్వాహకులు పేర్కొన్నారు.

IN THE COURT OF HONOUBLE I ADDL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT :: AT LB NAGAR
O.S.NO. 142 OF 2023

BETWEEN:
Smt. R. Lalitha & others ...PLAINTIFFS
A N D
The Thasildhar, Saroornagar Mandal & another ...DEFENDANTS

TO
All concern (Defendant No.2)

N O T I C E

Take notice that the Plaintiffs filed the above Suit against you and Defendant No.2 before the above Honourable Court for declaration to declare them as legal heirs of deceased RAMAVATH MOTHILALY who expired on 30/12/2021 leaving the Plaintiffs as his legal heirs and the above Honourable Court posted the above Suit to 17/03/2023 for your appearance. Make it convenient to appear on **17/03/2023 at 10.30 AM** before the above Hon'ble Court either in person or through Advocate, otherwise, the matter will be decided in your absence.

By order of the Hon'ble Court
VATTIKUTI ANJAIAH GOUD
Advocate
Flat No.501, SRR Brundavan Heights, Road No.19, Cooperative Bank Colony, Nagole, Hyderabad.
Mail: anjaiah.infoline@gmail.com
Phone No. 8106543068
COUNSEL FOR PLAINTIFFS

IN THE COURT OF THE HON'BLE FAMILY COURT JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
I.A.No.1 of 2022
In
O.P. No. 1363of 2019

BETWEEN:
**E. VIJAYA LAXM

రూ.39లక్షలతో ఈద్గా అభివృద్ధికి చర్యలు : మేయర్ విజయలక్ష్మి

మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ బన్నాల గీతలను సత్కరిస్తున్న చిలుకానగర్ మైనార్టీ నేతలు

ఉప్పల్, మార్చి 9 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్‌లో ముస్లిం, మైనార్టీల స్మశానవాటికలో రూ.39లక్షలతో ఈద్గా షెడ్డు ఏర్పాటు చేయడంపై పలువురు మైనార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్బుబాయ్ ఆధ్వర్యంలో పలువురు మైనార్టీ నేతలు మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌లను కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ముస్లిం స్మశానవాటికలో ఈద్గా షెడ్డు నిర్మించి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం తగుచర్యలు తీసుకుంటుందన్నారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ ఈద్గా ప్లోరింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్లోరింగ్ కూడా మంజూరు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన మేయర్ విజయలక్ష్మి దూరవాణిలో జోనల్ కమిషనర్‌ను కలిసి రంజాన్‌లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, మైనార్టీ నేతలు అబ్బుబాయ్, హనీష్, గౌస్, జలీల్‌పాషా, బాలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పహాడీషరీఫ్ దర్గాకు ఫ్యాన్లు, మ్యాట్లు విరాళం : ఎంపి రంజిత్‌రెడ్డి

దర్గా కమిటీకి ఫ్యాన్లు, మ్యాట్లు అందజేస్తున్న దృశ్యం

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: బాలాపూర్ మండలం పహాడీషరీఫ్ గ్రామంలో వందల సంవత్సరాల చరిత్ర గల హజ్రత్ బాబా షర్ఫుద్దీన్ దర్గాకు చేవెళ్ళ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి ఫ్యాన్లు, మ్యాట్లు విరాళంగా అందజేశారు. దర్గాలో జరిగే 757వఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆయన పది ఫ్యాన్లు, మ్యాట్లను స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పందెం కొండల్ యాదవ్ ద్వారా పంపించి దర్గా కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ వారు ఉర్సు ఉత్సవాలకు సహకరిస్తున్న ఎంపి రంజిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

భారత జాతీయ మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

జెండా ఆవిష్కరిస్తున్న భారత జాతీయ మహిళా సమాఖ్య సభ్యులు

తుర్కయంజాల్, మార్చి 9 ప్రభాతవార్త : భారత జాతీయ మహిళా సమైక్య ఆధ్వర్యంలో విజయ అధ్యక్షతన తుర్కయంజాల్‌లో మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు పి.నీలమ్మ ప్రధాన కార్యదర్శి ఎం.డి ఫైమీద, అనురాధ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు నాటి నుండి నేటివరకు సమాన హక్కులు, గౌరవం దక్కలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల చట్టాలు తెచ్చినా కూడా హత్యలు, హత్యాచారాలు అనేకమవుతున్నాయి, వీటన్నిటికీ కారణం మద్యమని వాళ్లు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. భారతీయ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి జండా ఎగరవేసారు. కార్యక్రమంలో ఓరుగంటి యాదయ్య, శివకుమార్, సుందరమ్మ, బోడ్య నాయక్, విజయ, పద్మ, లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ఇంటింటికి తెలుగుదేశం ప్రారంభం

ఉప్పల్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, శేఖర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 9 ప్రభాతవార్త : ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటింటికి తెలుగుదేశంకార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని టిడిపి పార్లమెంట్ పరిశీలకులు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల్ శాంతినగర్ నుంచి సరస్వతినగర్‌వరకు పలువురు పార్టీ నేతలు టిడిపి హయాంలో చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, పలు ప్రాంతాల్లో ప్రజా సమస్యలు తెలుసుకోవడంతోపాటు, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్‌పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ అధ్యక్షుడు తిక్క ప్రకాష్, సీనియర్ నేతలు కల్లూరి వేణు, సాయి నాగార్జున, హేమంత్ గౌడ్, చిలుకానగర్ డివిజన్ అధ్యక్షుడు పబ్బతి శేఖర్‌రెడ్డి, కార్యదర్శి డా.అశోక్, రాష్ట్ర నాయకులు సతీష్‌బాబు, మహిళా నాయకురాలు మాచర్ల ప్రతిభ, సావిత్రి, ప్రభావతి, ఈశనమ్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధులపై టిఎక్స్ వైద్యుల అవగాహన ర్యాలీ

ఉప్పల్‌లో కిడ్నీ వ్యాధుల అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఉప్పల్ టిఎక్స్ ఆసుపత్రి వైద్యులు, ఇతరులు

ఉప్పల్, మార్చి 9 ప్రభాతవార్త : ప్రపంచ కిడ్నీ మరియు నో స్మోకింగ్‌దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహ్దన కల్పించేందుకు టిఎక్స్ ఆసుపత్రి తన సిబ్బందితో కలిసి వాక్‌ధాన్ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఉప్పల్‌లో జరిగిన అవగాహన ర్యాలీలో నెఫ్రాలజిస్ట్ డా.ప్రవీణ్‌కుమార్ ఎట్టా మాట్లాడుతూ కిడ్నీలు మనిషి శరీరంలోని వ్యర్థాలను, అలాగే రక్తంలోకి అధికంగా ఉన్న ఫ్లూయిడ్స్‌ను శుభ్రం చేసి మూత్రం ద్వారా బయటికి పంపించడంలో కీలక పాత్ర పోషిస్తాయమన్నారు. కిడ్నీలు మనిషి రక్తపోటును క్రమబద్ధీకరించి ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేసి ఎముకలను పటిష్టవంతం చేసేందుకు సహాయపడుతాయన్నారు. సీనియర్ యూరోలజిస్ట్ డా.హిదయుతుల్లా మాట్లాడుతూ చాలా మంది కిడ్నీ ప్రాముఖ్యతను పెద్దగా పట్టించుకోరని, దీనిపై అవగాహన కల్పించేందుకు వాక్‌దాన్ నిర్వహించినట్లు తెలిపారు. యురోలజిస్ట్ డా.శ్రీకాంత్ మున్నా మాట్లాడుతూ కిడ్నీలను ఆరోగ్యంగాఉండాలంటే ఎక్కువగా నీరు తాగాలని, సోడియం శాతం తక్కువ ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రాసెస్డ్‌ఫుడ్ తగ్గించాలని, వ్యాయామం, స్మోకింగ్, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. టిఎక్స్ ఆసుపత్రి విజయవంతమైందని ఆసుపత్రి చీఫ్ ఆపరేషన్స్ డా.శ్రీకాంత్ వోడ్నాల తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ టీమ్ రవీంద్రారెడ్డి, డా.దీపక్‌రాజు, నిమ్స్ ప్రొఫెసర్ డా.స్వర్ణలత, డా.శ్రీకీర్తి, పాల్మనాలజిస్ట్ డా.నరేష్‌దూదే, డా.నరేష్‌కుమార్ గజ్జెల, డా.శశి జంజిరాల, డా.కృష్ణ ప్రభాకర్, డా.ఆశ్న, నవ్యవాణి, టిఎక్స్ ఆసపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలతోనే సాధికారికత

కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఎల్.బి.నగర్, మార్చి 9 ప్రభాతవార్త : మహిళలతోనే సాధికారికత సాధ్యమవుతుందని రవీంద్ర భారతి పాఠశాల ప్రిన్సిపాల్ బ్యులా, డీన్ ప్రమీల పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చైతన్యపురి రవీంద్ర భారతి పాఠశాలలో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల గొప్పతనాన్ని తెలియజేస్తూ విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తపేటలో ఆయుష్మాన్ భారత్ ప్రారంభం : నాయికోటి పవన్

ఆయుష్మాన్ భారత్‌లో పాల్గొన్న కార్పొరేటర్ పవన్ కుమార్

ఎల్‌బినగర్, మార్చి 9 ప్రభాతవార్త : కొత్తపేట డివిజన్ రత్ననగర్ కాలనీలో కాలనీ అధ్యక్షుడు సంగ్రామ్ ఇంటి వద్ద గురువారం కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఆయుష్మాన్‌భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించారు. ఉచితంగా ప్రైవేటు ప్రబుత్వ ఆసుపత్రిలో ఐదు లక్షల వరకు వైద్యం సదుపాయాలు ఈ పథకం ద్వారా పొందవచ్చని కార్పొరేటర్ తెలిపారు. డివిజన్‌లోని అర్హులైన తెల్ల రేషన్‌కార్డ్ ఉన్నవారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుందర్‌నారాయణ, యా. రామకృష్ణ, కొత్త తిరుమల్, గట్టు మహేష్, శివనేత, శరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లయ్య మృతిపై సమగ్ర విచారణ చేయాలి : మధుకర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీసుల వేధింపులతో ఆత్మహత్యచేసుకున్న ఎల్లయ్య మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుడైన ఎస్ఐ గణేష్‌పై చర్య తీసుకోవాలని భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి డిమాండ్ చేశారు. చిన్న చితక పనిచేసుకుని జీవితం వెళ్లదీసే వారిపై కూడా ట్రాఫిక్ పోలీసులు తమ ప్రతాపాన్ని చూపడం దారుణమని అన్నారు. ఓల్డ్ సిటీలో ఎందుకు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు పెట్టరని, ట్రాఫిక్ చలానాలను ఎందుకు వేయరని ఆయన ప్రశ్నించారు.

సైకిల్‌పై నుండి పడి వ్యక్తి మృతి

నేరేడ్‌మెట్, మార్చి 9 ప్రభాతవార్త : ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతయ్య కాలనీలో నివాసముండే వంజర క్రిష్ణ (60) చాపాల వ్యాపారం చేస్తుంటాడు. ఈ నెల 08వ తేదీనా తన సైకిల్‌పై అర్.కెపురం బ్రిడ్జిపై నుండి తన సైకిల్‌పై వస్తుండగా అకస్మాత్తుగా పడిపోవడంతో వాహన దారులు వెంటనే అతన్ని గాంధీ అసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ 9వ తేదీనా మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టాలి

తుర్కయంజాల్, మార్చి 9 ప్రభాతవార్త : మహిళా దినోత్సవం సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూర్ గ్రామంలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా పాల్గొని మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి, మహిళ ప్రజా ప్రతినిధులతో కలిసి కేకు కట్‌చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు గౌరవించబడుతూ వారికి ప్రోత్సాహం అందించినప్పుడు సమాజం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

చలానాల పేరిట వేధింపులు ఆపాలి : లింగాల హరిగౌడ్

సైదాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: చలానాల పేరిట జరుగుతున్న ట్రాఫిక్ పోలీసుల వేధింపులను వెంటనే ఆపాలని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర మీడియా ప్రతినిధి లింగాల హరిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్లయ్య మృతికి కారకుడైన ట్రాఫిక్ ఎస్ఐ గణేష్‌పై చర్య తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.50లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని, మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రాఫిక్ చలానాల పేరిట ప్రభుత్వం అడ్డదారిన ఖజానాను నింపుకునే పనిలో పడిందని ఆయన విమర్శించారు.

నేరేడ్‌మెట్ చంద్రబాబునాయుడు నగర్‌లో జోడో అభియాన్ యాత్ర

జోడో యాత్రలో పాల్గొన్న నందికంటి శ్రీధర్ తదితరులు

నేరేడ్‌మెట్, మార్చి 9 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిరుపేద, మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందారని మల్కాజిగిరి, మేడ్చెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని నేరేడ్‌మెట్ చంద్రబాబు నాయుడు నగర్ తదతర ప్రాంతాల్లో జోడో యాత్రలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని అప్పులో ఊబిలో ముంచుతుందని తెలిపారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత పూర్తి చేయడంలో విఫలమయ్యారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, నర్సింహ్మ, రాజలింగం, చకో, అశోక్ రెడ్డి, రమేష్, పాండు, ప్రేమ్‌కుమార్, రఘు, బాలకిష్ణ, పవన్‌కుమార్, బెంజిమెన్, పవన్‌కుమార్, సంతోష్, ప్రవీణ్, రెబ్బవాసు తదితరులు పాల్గొన్నారు.

లియో కేర్ ఫౌండేషన్ కృషి అభినందనీయం: డిసిపి సాయిశ్రీ

ప్రసంగిస్తున్న ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ: పక్కన కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు, సినీ నటి మధుమిత

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వచ్ఛంద సంస్థ లియో కేర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎల్‌బినగర్ డిసిసి సాయిశ్రీ అన్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని 31వ డివిజన్‌లో లియో కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సినీ నటి మధుమిత, కార్పొరేటర్ పాలమూరి విజయలక్ష్మి రాజు, ఫౌండేషన్ ఛైర్మన్ లత, జ్యోతి, భారతి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతికి పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం : బాబు సుదర్శన్

పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న సుదర్శన్ తదితరులు

మలక్‌పేట, మార్చి 9 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యున్నతికి పాటుపడుతుందని బిఆర్ఎస్ గ్రేటర్ కార్యదర్శి బాబుసుదర్శన్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మలక్‌పేట మున్సిపల్ కాలనీలో సుదర్శన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మహిళల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌గౌడ్, విజయ్‌కుమార్, శివమ్మ, లక్ష్మి, యాదమ్మ, నర్సింహ్మారావు, ఫణీందర్, శ్రీనివాస్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఛైర్మన్ చంద్రశేఖర్

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఛైర్మన్ చంద్రశేఖర్

మలక్‌పేట, మార్చి 9 ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుమల బ్యాంక్ ఛైర్మన్ నంగనూరి చంద్రశేఖర్ పేర్కొన్నారు. తిరుమల కో ఆపరేటివ్ బ్యాంక్ సిల్వర్ జూబ్లీ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా మలక్‌పేటలోని బ్యాంక్ ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. తిరుమల బ్యాంక్ ఆధ్వర్యంలో కేర్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో డైరెక్టర్ కిషోర్ సర్కార్, అబ్దుల్ ఉస్మాని తదితరులు పాల్గొన్నారు.

పవర్‌బోర్లు, చేతిపంపుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని వినతి

మేయర్, డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కొప్పుల

హయత్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: వేసవి కాలం నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలోని పవర్ బోర్లు, హ్యాండ్‌పంపుబోర్ల మరమ్మతులకు నిధులను మంజూరు చేయాలని కోరుతూ జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతెశ్రీలతశోభన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ... నోటిఫైడ్ స్లమ్ ఏరియాలలో తాను స్వయంగా పర్యటించి నీటి సమస్యను తెలుసుకున్నట్లు వివరించారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట, పుకట్‌బస్తీ, బాలిరెడ్డినగర్, బృందావన్ కాలనీ, ఎల్.ఐ.సి వీకర్ సెక్షన్ కాలనీల్లో పవర్ బోర్లు. చేతిపంపులు పాడయ్యాయని తెలిపారు. స్మశాన వాటికల్లోని చేతిపంపులు, పవర్‌బోర్లు దహన సంస్కారాలకు వచ్చేవారితో పాటు వేసవిలో పక్షులు, వీధికుక్కలు నీటిని తాగేందుఎకు ఉపయోగపడుతున్నాయని వివరించారు. వాటి మరమ్మతులను త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించాలని కోరారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్ సాబెర్ ఆలీ

కంటివెలుగు కేంద్రాన్ని ప్రారంభించి పరిశీలిస్తున్న కమిషనర్

తుర్కయంజాల్, మార్చి 9 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి కౌన్సిలర్ కొండ్రు మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ సాబేర్ ఆలీ కౌన్సిలర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి పరిధిలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ సత్యనారాయణ, పారిశుద్ధ ఇనిస్పెక్టర్ ప్రవీణ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ నిర్మాణంలో మహిళలు భాగస్వాములు కావాలి

కేకు కట్ చేస్తున్న దడిగ మమతా శంకర్

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: సమ సమాజ నిర్మాణంలో మహిళలు భాగస్వాములు కావాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ 6వ డివిజన్ కార్పొరేటర్ దడిగ శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి గడ్డం ఎన్‌క్లేవ్‌లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన తన సతీమణి మమతాశంకర్‌తో కలిసి హాజరై మహిళల సమక్షంలో కేకును కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతమ్మ ఉప్పయ్య, అనిత మల్లేష్, సువర్ణ సంతోష్, సువర్ణ శ్రీనివాస్, రమాదేవి మధుబాబు, శారదా చందు, సరిత రవి, గౌరీ సోమ, భార్గవి శ్రీకాంత్, శ్రావణి సుభాష్, జ్యోతి వీరన్న, స్వాతి వీరయ్య, లక్ష్మీ శ్రీధర్, రాధా కృష్ణ మనోహర్, శివానీ మహేష్, పద్మ భాస్కర్, నర్మదా పద్మనాభం, లీలావతి శ్రీనివాస్, విజయ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు అభినందన

ఉప్పల్, మార్చి 9 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ కోటాలో తెలంగాణ శాసనమండలి అభ్యర్థులు దేశపతి శ్రీనివాస్, నవీన్‌కుమార్, వెంకటరాంరెడ్డి నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వరరెడ్డి, లేతాకుల రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో మహిళలకు సన్మానం

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను సన్మానించారు. బడంగ్‌పేట్‌లోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, లిక్కి మమతా కృష్ణారెడ్డి, పెద్దబావి శోభ ఆనంద్‌రెడ్డి తదితరులు డ్వాక్రామహిళలు, ఆర్పీలు,ఓబిలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, మహిళా నాయకురాళ్ళను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, యాతం పవన్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ముందడుగు వేయాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, మార్చి 9 ప్రభాతవార్త : మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. హుందయి సర్వీసింగ్ సెంటర్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మార్పు మహిళలతోనే సాధ్యమని, మహిళలు తమ హక్కులకోసం పోరాటం చేయాలన్నారు. పట్టుదలతో తమ లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ ప్రమోద్, ఇమ్రాన్, పార్వతి, స్వప్న, తులసి, రవీందర్‌రెడ్డి, సందీప్, సంతోష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మహిళలకు సత్కారం

మహిళలకు అవార్డులు ప్రధానం చేస్తున్న బిక్షమయ్యగురూజీ

ఎల్.బి.నగర్, మార్చి 9 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పునస్కరించుకొని శ్రీషిరిడిసాయి అష్టాంగ యోగ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో నైపుణ్యం ప్రదర్శిస్తున్న కూచిపూడి, భరతనాట్యం, కొరియోగ్రఫీ, వైద్య సేవలు, అనాధ పిల్లలకు విద్య, యోగ శిక్షణ, రాజకీయంతో పాటు పలు రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 18మంది మహిళలకు స్త్రీ శక్తి అవార్డులను శ్రీసత్యసాయి ధ్యానమందలి వ్యవస్థాపకులు బిక్షమయ్యగురూజీ అందజేశారు. లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్ దిల్‌సుఖ్‌నగర్‌లో అవార్డుల ప్రధాన కార్యక్రమం జరిగింది. 10మంది జీహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని, ఉన్నతమైన స్థాయికి ప్రతివ్యక్తి చేరుకోవడంలో మహిళపాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కోమటి రెడ్డి గోపాల్‌రెడ్డి, టేకుల మంజులారెడ్డి, హస్తినాప